
ఓం గం గణపతయే నమో నమః

జై జై గణేశా

శ్రీ సిద్ధి వినాయక నమో నమః



ముషీరాబాద్ మండపంలో బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ నవీన్‌గౌడ్, అసోసియేషన్ ప్రతినిధులు



శంకరమఠంలో శక్తి గణపతికి గరిక పూజలు



బ్రాహ్మణ హాస్టల్ లేన్‌లోని ఆలయంలో పూజలు



సింధూర అలంకరణలో దర్శనమిస్తున్న లక్ష్మీగణపతి

అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్ పరిధిలో శని, ఆదివారాల్లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండపాలు, ఇళ్లల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి అలంకరించారు. వినాయకుడికి నైవేద్యంగా ఉండ్రాళ్లు, కుడుములను సమర్పించారు. మండపాల పరిసరాలు భక్తిగీతాలతో మార్మోగాయి. కాలనీ, బస్తీల ప్రజలు తమ మండపాల వద్దకు చేరుకుని పూజలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మండపాల వద్దకు చేరుకుని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు.

– అంబర్‌పేట/ముషీరాబాద్ జోన్ బృందం



టీఆర్టీ క్వార్టర్స్‌లోని శ్రీగజానంద్ భక్తి సమాజ్ మండపం వద్ద భక్తులు



రాజేంద్రనగర్‌కాలనీలో పూజలు చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ



శ్రీలక్ష్మీగణపతి ఆలయ పూజలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఈజీ లక్ష్మారెడ్డి



బాగ్ అంబర్‌పేటలోని సాయిబాబా ఆలయంలో గణనాథుడికి పూజలు



అశోక్‌నగర్‌లోనిలో.. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ పావని



శ్రీసాయి టవర్స్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు



బర్కత్‌పుర బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన పూజలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, నాయకులు



నిమజ్జనానికి తరలుతున్న బుజ్జి గణపతులు



నింబోలిఅడ్డ గణేశ్ ఉత్సవ సమితి మండపంలో కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్



ముషీరాబాద్‌లో పూజలు చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత లింగంగుప్తా దంపతులు



శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో పూజలు చేసి పల్లకీ మోస్తున్న కార్పొరేటర్ పావనీ, భక్తులు



గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్యను సన్మానిస్తున్న నిర్వాహకులు



అనంతరామ్‌నగర్‌కాలనీలోని మండపంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్



బాగ్‌లింగంపల్లిలోని సాయిబాబా దేవాలయంలో వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి

సామాజిక సేవతోనే గుర్తింపు

ముషీరాబాద్: ఎన్‌జీవో సంస్థలో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారికి సమాజంలో ప్రత్యేక స్థానం లభిస్తుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్‌కు చెందిన బస్తీ వికాస్ మంచ్(ఎన్‌జీవో) సంస్థ ప్రతినిధి ఎండీ మున్వర్‌చాంద్ వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు లండన్ దేశానికి వెళ్తుండడంతో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఖదీర్, సయ్యద్ అహ్మద్ బక్తియార్ ఆధ్వర్యంలో మున్వర్‌చాంద్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భోలక్‌పూర్‌లో కలుషిత నీటి నివారణ, ప్రభుత్వ పాఠశాలలో వర్షం నీటిని ఒడిసి పట్టి సద్వినియోగం చేసుకునేలా మున్వర్‌చాంద్ కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. వ్యర్థాలతో వంట గ్యాస్ ఉత్పత్తి చేసే విధంగా స్కూల్స్‌లో ప్రత్యేక యంత్రాన్ని ఏర్పాటు చేశారని ప్రశంసించారు.

ఎంఏఎం సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ పర్వేజ్



ముషీరాబాద్: ముషీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ కమిటి అధ్యక్షులు సయ్యద్ పర్వేజ్ మర్కజీ అంజుమన్ మహి దీమియా(ఎంఏఎం) సంయుక్త కార్యదర్శిగా నియామితులయ్యారు. ఆదివారం ఆయనకు ఎంఏఎం అధ్యక్షుడు మున్వర్‌ఖాన్, ఖషీఫ్‌లు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పర్వేజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

లిబర్టీ: సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండు కుమారస్వామి కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాల్లో, హాస్టల్స్‌లో వెనుకబడిన బీసీ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని నాణ్యమైన ఆహారాన్ని అందించకపోతే ఎలా ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. దళ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలు, హాస్టల్స్‌లో నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా పురుగుల అన్నాన్ని సరఫరా చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇటీవల పాలమాకులలోని రెసిడెన్షియల్ హాస్టల్‌లో పురుగుల అన్నాన్ని విద్యార్థులకు సరఫరా చేయడంతో విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర వర్గాల పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే ఉత్తమ విద్యార్థులుగా వెలుగొందుతారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి అండా నిలవాని ఆయన కోరారు.

19 నుంచి మాదిగల మేల్కొలుపు యాత్ర

పంజగుట్ట: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 19వ తేదీ నుంచి మాదిగల మేల్కొలుపు యాత్ర నిర్వహించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎస్సీ జనాభా ఎంత ఉందో వారి జనా భా దామాషా ప్రకారం ఆయా జిల్లాల వారీగా రిజర్వేషన్ల ఫలాలు అందేలా చూడాలన్నారు. జిల్లాల వారీగా రిజర్వేషన్లు కేటాయించి విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. సెప్టెంబర్ 19న మేల్కొలుపు యాత్ర హైదరాబాద్‌లో ప్రారంభమై అన్ని జిల్లాల్లో పర్యటించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకుందామని దళితులను చైతన్యపరిచి ఈ నెల 30న భువనగిరిలో ముగుస్తుందన్నారు. మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ సన్ని, మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్ మాదిగలు మాట్లాడుతూ మంత్రివర్గంలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

గో సంరక్షణ బిల్లు కోసం ఉద్యమించాలి



గోశాలకు పశువుల దాణా పంపిణీ చేస్తున్న మహేష్ అగర్వాల్

కాచిగూడ: పార్లమెంట్‌లో గోసంరక్షణ బిల్లు ప్రవేశపెట్టేందుకు ఉద్యమించాలని గోశాల ఫెడరేషన్ తెలంగాణ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. శ్రీసీతారాంబాగ్ గోశాలకు ఆదివారం పశువుల దాణా (కుట్టి) పంపిణీ చేశారు. పశువుల రక్షణకు గోహత్య నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిర్మల సంఘీ, లయన్స్ మాజీ గవర్నర్ బద్రి విశాల్ బన్సల్, కార్యదర్శి నందిని అగ్రావాలా, రాకేష్ అగ్రవాలా, ప్రేమ్‌చంద్ మునోద్, పద్మావతి, రాజేందర్ ఖైతాన్ తదితరులు పాల్గొన్నారు.

పండగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

• సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్‌యాదవ్ • నల్లకుంట ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో పూజలు • పలు మండపాల వద్ద ఆకస్మిక తనిఖీలు

చిక్కడపల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లిలోని నల్లకుంట ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో జరిగిన పూజలో ఆయనతో పాటు చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ సీతయ్య, ఎస్‌ఐ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి సన్మానం మండపం నిర్వాహకులు జైపాల్‌రెడ్డి తదితరులు శాలువ కప్పి సన్మానం చేశారు.

అశోక్‌నగర్‌లో ఏసీపీ ఆకస్మిక తనిఖీలు...

జవహర్‌నగర్ అశోక్‌నగర్‌లో ఆదివారం రాత్రి దీప కళా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఎస్టీ అశోక్, ఎస్టీ ప్రేమ్‌లతో కలసి గణేశ్ మండప నిర్వహణ వాటి వివరాలను చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్, సీఐ సీతయ్య, ఎస్సై నాగరాజు తెలుసుకున్నారు. మండపాల నిర్వాహకులు భజన కార్యక్రమాల్లో అలజడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.



డీసీపీ అక్షాన్స్ యాదవ్, పోలీసు అధికారులను సన్మానిస్తున్న మండప నిర్వాహకులు జైపాల్



అశోక్‌నగర్‌లో దీపకళా ఫ్రెండ్స్ మండపం వద్ద వివరాలు అడుగుతున్న ఏసీపీ రమేష్‌కుమార్

పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలి



చిక్కడపల్లి: వినాయక చవితి ఉత్సవాల ప్రశాంతంగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై ఆదివారం రాత్రి ఇన్‌స్పెక్టర్ సీతయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ... ఎక్కడ ఏ సంఘటన జరిగిన జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బందితో పాటు ఎస్సైలు నాగరాజు, అభిలాష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కుల గణనతోనే బీసీలకు న్యాయం

కవాడిగూడ: బీసీల కుల గణనతోనే బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని... ఆ దిశగా ప్రభుత్వం నియమించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కృషి చేయాలని బీసీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ–ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. డా. బాగయ్య, టీపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లయ్య, సుధాకర్ ఆదివారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక గోపి, యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.



బీసీ కమిషన్ నూతన చైర్మన్‌ను సన్మానిస్తున్న బీసీ–ఏ హక్కుల పరిరక్షణ సమితి నేతలు

ఆత్మరక్షణకు కరాటే చక్కటి సాధనం

కాచిగూడ: ఆత్మరక్షణ కోసమే కాదు... ఆరోగ్యానికి 'కరాటే' చక్కటి సాధనంగా ఉపకరిస్తుందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ అన్నారు. ఆదివారం కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిర్‌లో విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ జోనల్ స్థాయి బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన 80 మందికి సర్టిఫికెట్స్, బెల్ట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలంటే కరాటేలో ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ దామోదర్ నాయక్, సీనియర్ మాస్టర్స్ బోడ విశ్వనాథం, నవీన్‌కుమార్, పవన్‌కళ్యాణ్, ప్రశాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రేడింగ్ బెల్టులు ప్రదానం చేస్తున్న రాపోలు సుదర్శన్, దామోదర్

శుభాకాంక్షలు



అంబర్‌పేట/ముషీరాబాద్/సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, ఖైరాతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపూనూరి కృష్ణగౌడ్, నాయకులు నాగభూషణంచారి, శ్రీనివాస్‌గౌడ్, జితేందర్, నరేష్‌గౌడ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షులు కరణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.





టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు